- కర్ణాటకలో మరోసారి రిసార్ట్ రాజకీయం
- ఉజ్జయినిలో తొలి వేద గడియారం ఏర్పాటు
- మోమోలు తేలేదని భర్తపై ఆగ్రా మహిళ కేసు
- రూ.2 కోట్ల రైతుబంధు కొట్టేశారు!
- పార్సన్ చేతికి మేడిగడ్డ ఇన్వెస్టిగేషన్

..లోపలి పేజీల్లో

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

సిరీస్ భారత్ వశం

నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌పై 5 వికెట్లతో గెలుపు

రాణించిన శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్

› 14

మంగళవారం TUESDAY 27.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | తదియ

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 243 ‖ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-36, సూర్యాస్తమయం: 6-22. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ రాత్రి 1-53 వరకు. నక్షత్రం: హస్త పూర్తి. వర్జ్యం: పగలు 1-59 నుంచి పగలు 3-47 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-52 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-57 నుంచి ఉదయం 9-44 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-04 వరకు. అమృతకాలం: రాత్రి 12-47 నుంచి రాత్రి 2-35 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నీటి కోసం బారులు.. ప్లాస్టిక్ బిందెలతో పడిగాపులు

తుంగభద్ర నది ఒడ్డునే ఉన్నా రాజాపురం గొంతెండుతున్నది. గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఈ పల్లె తాగునీటి కోసం తండ్లాడుతున్నది. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నీళ్లివ్వగా, పదేండ్లుగా ప్లాస్టిక్ బిందెలు ఆ ఊరిలో కనిపించలేదు. ఇప్పుడు మళ్లీ పాతరోజులు మొదలయ్యాయి. దీంతో సమీప గ్రామాల నుంచి 4 ట్యాంకర్లు వస్తేనే ఊరంతా గొంతు తడుపుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. నీటిబిందడి కారణంగా బంధువులనూ ఇండ్లకు పిలవడం మానేసిన రాజాపురంలో.. ట్యాంకర్ వచ్చిందంటే ఇలా బిందెలతో బారులు తీరుతున్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

తాగునీటి కోసం ఖమ్మం జిల్లా వేంసూరులో మహిళలు రోడ్డెక్కారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసనకు దిగారు. మండలంలోని 26 గ్రామాలకుగాను 15 పంచాయతీల్లో తాగునీరు సరిగా అందడం లేదని తెలిపారు. నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తున్నదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.

› 2

వెంటాడిన రుణం రైతు బలవన్మరణం

తెగుళ్లతో దిగుబడి రాక అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్య

భూపాలపల్లి జిల్లాలో విషాదం

మెట్రో రైల్లోకి రైతుకు నో ఎంట్రీ! › 8

దుస్తులు మురికిగా ఉన్నాయని గెంటివేత.. బెంగళూరులో ఘటన

పేదరికానికి కొత్త కొలమానం

సంక్షేమ పథకాలకు తెల్లకార్డే ప్రామాణికం

రైతుబంధు తేదీ మళ్లీ మారింది!

సాయానికి కొత్త డెడ్‌లైన్ మార్చి 31

ఎడాపెడా తేదీలు మార్చేస్తున్న సీఎం

పేదలెవరో మళ్లీ నిర్ణయించాల్సిన అవసరముంది

లేకపోతే కోటీశ్వరులూ దరఖాస్తు చేస్తారు: సీఎం

- మ్యానిఫెస్టో, గ్యారెంటీలపై అసెంబ్లీలో చర్చిద్దామా?
- బీఆర్ఎస్, బీజేపీకి ముఖ్యమంత్రి రేవంత్ సవాల్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై మరోసారి సీఎం అక్కసు
- పంపుసెట్ల వల్లే సాగు పెరిగిందంటూ వితండ వాదన
- అప్పులు తెచ్చి ఆస్తులు సృష్టించలేదంటూ వ్యాఖ్య
- జీతాల వల్లే రైతుబంధు లేటవుతున్నదని వెల్లడి

సచివాలయం వేదికగా ముఖ్యమంత్రి రాజకీయ విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పేదరికాన్ని నిర్ధారించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త కొలమానాన్ని నిర్దేశించారు. పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన లబ్ధిదారులకు అందించేందుకు తెల్ల రేషన్‌కార్డును ప్రాథమిక అర్హతగా నిర్ణయించామని తెలిపారు. సచివాలయంలో సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు పేదలకు మాత్రమే వర్తించాలని రేషన్‌కార్డు నిబంధనను పెడుతున్నామని వెల్లడించారు. రేషన్‌కార్డు లేనివారికి కార్డులు ఇస్తామని, లబ్ధిదారుల గుర్తింపు నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. నిరుపేదలు, నిస్సహాయులు ఎవరనేది గుర్తించడానికి ఒక కొలమానం ఉండాలని అన్నారు. లేకపోతే అందరికీ పథకాలను వర్తింపజేస్తే కోటీశ్వరులు కూడా దరఖాస్తు చేసుకుంటారని చెప్పారు. పోటీ పరీక్షల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటుచేసి ఆన్‌లైన్‌లో ప్రముఖులు, నిపుణులతో పాఠాలు చెప్పించాలని నిర్ణయించినట్టు చెప్పారు. రైతుబంధును జనవరిలో మొదలుపెట్టామని, మార్చి 31 నాటికి పూర్తిగా చెల్లిస్తామని చెప్పారు. కేవలం 15 రోజుల్లోనే రైతుబంధు చెల్లించవచ్చని.. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు, హాస్టల్ పిల్లలకు నిధులు విడుదల చేయాల్సి ఉన్నదని చెప్పారు.

బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు

బీఆర్ఎస్, బీజేపీ గత పదేండ్లలో విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలు, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై శాసనసభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి చర్చించడానికి సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశంలో చెప్పున్న విషయాలనే.. బీజేపీ నేతలు కూడా పొల్లుపోకుండా ప్రెస్‌మీట్‌లో చెప్పున్నారని విమర్శించారు. ఎప్పటిమాదిరిగానే కాళేశ్వరంపై మరోసారి ›2వ పేజీలో

సింగరేణి కార్మికులకు కోటి ప్రమాద బీమా

ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 40 లక్షల వరకు

యూనియన్ బ్యాంక్‌తో సంస్థ ఒప్పందం

43 వేల మంది కార్మికులకు బీమా రక్షణ

› 2

నాడు 'ఫ్రీ' అన్నారు.. నేడు ఫీజు అడిగారు!

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తాం. ప్రజలెవరూ చార్జీలు చెల్లించొద్దు.
- ఉత్తమ్ (అక్టోబర్ 10, 2020)

వచ్చేది మా ప్రభుత్వమే. అప్పుడు ఎల్ఆర్ఎస్‌ను మేం రద్దు చేస్తాం.
-మీడియాతో భట్టివిక్రమార్క,సీతక్క (అక్టోబర్ 6, 2020)

ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేస్తాం.
-కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (అక్టోబర్ 6, 2020)

- ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాలుకమడత
- విపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా
- లేఅవుట్ రెగ్యులరైజేషన్ హామీకి మంగళం
- చార్జీల మదింపును వేగవంతం చేయండి
- మున్సిపల్, రిజిస్ట్రేషన్లశాఖకు సీఎం ఆదేశాలు
- మార్చి 31 వరకు రుసుము చెల్లింపు గడువు
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలపై ప్రజల విస్మయం
- ఎల్ఆర్ఎస్‌తో కాసుల వేటలో సర్కారు
- ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పావులు
- రాష్ట్ర ప్రజలపై రూ. 20 వేల కోట్ల భారం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలు మర్చిపోతున్నారు. అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)ను ఉచితంగా చేస్తామని, ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని పీసీసీ చీఫ్‌గా నాడు ఉత్తమ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు ఉత్తుత్తివే అయ్యాయి. వచ్చేది తమ ప్రభుత్వమేనని, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని నాటి సీఎల్పీ నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ప్రకటించారు. అధికారం చేతికి అందగానే నేతలు ఈ ›2వ పేజీలో

› 2

మల్టీజోన్ ఐజీగా రంగనాథ్

మరో ముగ్గురు ఐపీఎస్‌ల బదిలీ

స్టార్ హోటల్లో కొకైన్ పార్టీ

పోలీసుల రాకతో ముఠా పరార్

బీజేపీ నేత కుమారుడు సహా నలుగురి అరెస్ట్ › 7



ఖమ్మం నుంచే పోటీ చేస్త!

నేనేం తప్ప చేసిన? ఇంకెన్ని రోజులు ఆగాలి?

కాంగ్రెస్ పార్టీలో బీసీలంటే ఓట్లేసే మిషన్లేనా?

కొత్తవాళ్లకు సీట్లిస్తామంటే మేమెటు పోవాలి?

పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హన్మంతరావు ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ టికెట్ తనదేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడి నుంచే పోటీచేసి తీరుతానని పీసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత వీ హన్మంతరావు స్పష్టంచేశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'హన్మంతన్నా నువ్వే పోటీచేయాలి' అని అక్కడి ప్రజలు కోరుతున్నారని, రాజీవ్‌గాంధీ ఉన్ననాటి నుంచి ఆ ప్రాంత ప్రజలతో మమేకమై పనిచేస్తున్నానని ›10వ పేజీలో

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్

పరీక్ష తేదీ ఖరారు చేసిన టీఎస్‌పీఎస్సీ

ఓఎమ్మార్ పద్ధతిలో నిర్వహణ

› 11

టీచర్ పోస్టులు మరో 5,973

భర్తీకి ఆర్థికశాఖ గ్రీన్‌సిగ్నల్

11,062 పోస్టులకు మెగా డీఎస్సీ

రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్

› 11

ఏటా రెండుసార్లు టెట్

జూన్, డిసెంబర్‌లో పరీక్షల నిర్వహణ

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

› 11

నాగర్‌కర్నూల్ సీటు నాదే!

సీఎం రేవంత్‌రెడ్డి కూడా భరోసా ఇచ్చారు

ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి

› 10

స్టార్ హోటల్లో కొకైన్ పార్టీ

పోలీసుల రాకతో ముఠా పరార్

బీజేపీ నేత కుమారుడు సహా నలుగురి అరెస్ట్ › 7